## పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు

### గ్రామ సర్పంచ్ పిండి అనూషకుమార్

**ఖానాపురం మార్చి 5 (వుదయం ప్రతినిధి)**

మండలంలోని రంగాపురం గ్రామంలోని చిన్న సన్న కారు రైతుల, రైతు కూలీలకు సంబంధించిన పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా గోపాలమిత్ర ఆధ్వర్యంలో ముందస్తుగా నివారణ కోసం టీకాలు వేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ పిండి అనూషకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ పశువులకు ముందస్తుగా టీకాలు వేయించుకోవడం వల్ల గాలికుంటు వ్యాధి రాకుండా అరికట్టవచ్చు రైతులకు తెలుపుతూ గ్రామంలోని రైతుల పశువులన్నిటికీ గాలికుంటు నివారణ టీకాలను పశువులకు తప్పని సరిగా వేయించాలని రైతులకు సర్పంచ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర నరసింహచారి, రైతులు పులిగిల్ల మల్లేశం, దేగల సదయ్య, తాల బాబు, శ్రీను, సారంగం, మాడయ్య, వీరయ్య, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 10 లోపు ఆసక్తి గల యువత దరఖాస్తు చేసుకోవాలి: కలెక్టర్

**పెద్దపల్లి, మార్చి 05 (వుదయం ప్రతినిధి)** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు అవకాశాన్ని ఇండియన్ ఎయిర్ఫోర్స్ ,అగ్నివీర్ లో ఉద్యోగం ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వారు రెండు రకాల నోటిఫికేషన్ విడుదల చేశారు అని మొదటిది ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల నుంచి ఉత్సాహంగా ఉన్న అభ్యర్థులకు ఈనెల 9వ తేదీన గుంటూరులో జరిగే అగ్ని వీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ 2026 నకు సంబంధిత, అవసరమైన పత్రాలు తీసుకువెళ్లి ర్యాలీలో నేరుగా పాల్గొనే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు.మరొక నోటిఫికేషన్ అగ్ని వీర్ వాయు నందు అవివాహిత అభ్యర్థులు 2027 రిక్రూట్మెంట్ కోసం 22 సంవత్సరాల లోపు ఉన్న అభ్యర్థులు మాత్రమే సంబంధిత ఉద్యోగాల కోసం మార్చి 10 లోపల ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూట్మెంట్ వెబ్సైట్ ద్వారా లాగ్ ఇన్ అయి ఈనెల 10వ తేదీ లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రెండు నోటిఫికేషన్ కూడా ఇంటర్మీడియట్ విద్యార్హత అని ఇతర వివరాలకు అగ్నివీర్ వాయు వెబ్సైట్ లేదా ఈ కింది మాధ్యమాల ద్వారా సంప్రదించవచ్చు https://iafrecruitment.edcil.co.in లేదా https://agnipathvayu.cdac.in క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పూర్తి సమాచారం పొందవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## పాఠశాల కాంపౌండ్ వాల్ కు శంకుస్థాపన

**ఎల్కతుర్తి, మార్చి 05 (వుదయం ప్రతినిధి):** ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ కు సర్పంచ్ ముప్పు మానస మహేందర్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 19.90 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఈ కాంపౌండ్ వాల్ పనులను ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముప్పు మానస మహేందర్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టి పి సి సి మెంబర్ అశోక్ రెడ్డి, మండల నాయకులు వీరమల్ల రంజిత్ రెడ్డి ,డాక్టర్ రమేష్, హింగే శ్రీకాంత్ , ఎంఈఓ చదువుల సత్యనారాయణ, ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులకు అన్నప్రాసన చేసిన కౌన్సిలర్ కల్పన

**నారాయణపేట మార్చి 5(వుదయం ప్రతినిధి )** నారాయణపేట జిల్లా కేంద్రంలో నీఅంగన్ వాడి కేంద్రంలో బుధవారం 17వ వార్డు కౌన్సిలర్ కర్రె కల్పన రఘు రామయ్య గౌడ్ చిన్నారులకు అన్నప్రాసన చేయించా రు.అలాగే 21వ వార్డు కౌన్సిలర్ కమలాపూర్ ప్రభాకర్,22వ వార్డు కౌన్సిలర్ రాజేష్ ఘూట్ పాలు, గుడ్లు,బాలామృతం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ల మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు ప్రభుత్వం తరపున అందిస్తున్న పౌష్టికాహారాన్ని కచ్చితంగా అంగన్ వాడి సెంటర్ కు వచ్చి తీసుకోవా లని కోరారు. గర్భిణులు ప్రతి నెలా ఆశావర్కర్లు చెప్పే సలహాలు, సూచనలు పాటించి క్రమం తప్పకుండా ఆసుపత్రిలో పరీక్షలు చేయిం చుకోని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో అంగన్ వాడిటీచర్లు,ఆయాలు,ఆశాలు,కమిటీ సభ్యులు మంగలి నర్సిములు మహిళలు పాల్గొన్నారు.




## ఘనంగా స్వయం పాలనదినోత్సవం

**సిద్ధిపేట, మార్చి 05 (వుదయం ప్రతినిధి)**

సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలోని క్షీరసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఉత్సాహంగా, ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాల బాధ్యతలను స్వీకరించి, తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ హోదాల్లో బాధ్యతలు చేపట్టి పాలన సాగించారు. జిల్లా విద్యాశాఖాధికారిగా: శివకుమార్, మండల విద్యాశాఖాధికారిగా: సందీప్, ప్రధానోపాధ్యాయుడిగా: అనంత్ తో మరి కొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పరిపాలనలోనూ, బోధనలోనూ విద్యార్థులు చూపిన చొరవ అందరినీ ఆకట్టుకుంది.

# వైభవంగా 'కోయల ఇలవేల్పు కొమ్మాలమ్మ తల్లి జాతర

**కొత్తగూడ మార్చి 5(వుదయం ప్రతినిధి) :**

ప్రకృతి ఒడిలో, పచ్చని అడవుల మధ్య కొలువైన ఎంచగూడెం గ్రామం భక్తిపారవశ్యంతో పులకించిపోతోంది.మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఎంచగూడెం గ్రామం లో గిరిజనుల ఆరాధ్య దైవం, కోయల ఇలవేల్పు శ్రీ కొమ్మలమ్మ తల్లి జాతర ప్రతి ఏటా హోలీ పౌర్ణమి ని పురస్కరించుకుని అత్యంత ఘనంగా జరుగుతుంది. అటవీ ప్రాంతంలోని గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ఈ జాతర అద్దం పడుతోంది.ఈ జాతర సాధారణంగా హోలీ పండుగ తర్వాత వచ్చే గురు, శుక్రవారాల్లో నిర్వహిస్తారు.
వన దేవత రాక: అడవిలో ఉన్న అమ్మవారిని (కొమ్మలమ్మను) గిరిజన పూజారులు సంప్రదాయ బద్ధంగా గ్రామంలోకి తీసుకువస్తారు. డోలు వాయిద్యాలు, కొమ్ము బూరల శబ్దాల మధ్య గిరిజన నృత్యాలతో అడవి ప్రాంతమంతా మార్మోగుతుంది.శివసత్తుల పూనకాలు: జాతరలో శివసత్తుల పూనకాలు, మొక్కుబడుల కోలాహలం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. భక్తులు తమ కోర్కెలు తీరినందుకు అమ్మవారికి కోళ్లు, మేకలను నైవేద్యంగా సమర్పిస్తారు.

**తరలివస్తున్న భక్తులు:**

ఈ జాతరకు కేవలం మహబూబాబాద్ జిల్లా నుంచే కాకుండా పక్కనే ఉన్న ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ జిల్లాల నుంచి, వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. అటవీ మార్గంలో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, సొంత వాహనాల్లో భక్తులు తరలివచ్చి వన భోజనాలు చేస్తారు.

**ఆధ్యాత్మిక ప్రాముఖ్యత:**

తమ పంటలను, పశువులను, కుటుంబాలను చల్లగా చూడాలని, అడవి తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని గిరిజనులు కొమ్మలమ్మను వేడుకుంటారు. ప్రకృతిని దేవతగా ఆరాధించే గిరిజన జీవన విధానానికి ఈ జాతర ఒక నిదర్శనం.



# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి


## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, మార్చి 05(వుదయం ప్రతినిధి) :** ఈనెల 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు జిల్లాలో చేపట్టనున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమ నిర్వహణకు జిల్లాలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై గురువారం కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు దశల్లో 99 రోజులపాటు ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమ నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సంసిద్ధం కావాలన్నారు. శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 16న మండల స్థాయి, మే 2న నియోజకవర్గ స్థాయి, మే 22న జిల్లాస్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ సభల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేకూరుస్తున్న లబ్ధి, వివిధ పథకాల గురించి వివరించాలని తెలిపారు. శాఖల వారీగా 10 వారాలపాటు అమలు చేసే ప్రత్యేక కార్యాచరణను పరిశీలించి పలు సూచనలు చేశారు.శాఖల వారీగా 10 రకాల అంశాలతో 99 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి ప్రణాళిక శాఖ నోడల్ గా వ్యవహరిస్తుందని తెలిపారు.గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైల్ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత మత్తు పదార్థాల నిర్మూలన, రైతు సంక్షేమం వ్యవసాయం, విద్య, యువత క్రీడలు, మహిళలు పర్యావరణం అంశాల్లో నిర్వహించిన కార్యక్రమాలపై యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ముఖ్య ప్రణాళిక అధికారి రామ్ దత్తారెడ్డి, జడ్పీ సీఈవో శ్రీనివాస్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాల నిర్మూలన

# తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా లక్ష్మీ ప్రసాద్



మూఢనమ్మకాల నిర్మూలన సంఘం
తెలంగాణ రాష్ట్ర కమిటీ
కార్యాలయం: 3-24, కన్నూర్, కమలాపూర్ మండలం, హనుమకొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం
వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు: డా. బైరి నరేష్ 70131 60831 జాతీయ సమన్వయకర్త: గాండ్ల సుజాత టీచర్

తేది: 2.3.2026

రాష్ట్ర అధ్యక్షులు : చక్కర్ల నీలకంఠం 9959698345
ప్రధాన కార్యదర్శి : అవుల మహేష్ యాదవ్ 7799868167
కార్యనిర్వాహక అధ్యక్షులు : నర్ర కళాధర్ ముదిరాజ్
ఉప అధ్యక్షులు : మహ్మద్ ఇబ్రహీం, భూమిగారి అశ్విని, పాలుమూరు రాజు
సంయుక్త కార్యదర్శులు : మాదాసు నరేష్, సంగిరెడ్డి కిరణ్‌కుమార్ రెడ్డి, కందికొండ మోహన్
సహాయక కార్యదర్శులు : పెరుమండ్ల బుల్లెట్, భీంపాకుల సాయిసునీత, గట్టిగుండ్ల లక్ష్మీప్రసాద్
అధికార ప్రతినిధులు : చెక్క నగేష్ స్కాలర్, కొండగొర్ల రాజేష్, యేర్పుల పల్లవి
ప్రచార కార్యదర్శులు : కోదాటి పరమేశ్వర్, అలుగుల అశోక్ చక్రవర్తి, ఏదుల నాగారాజు, సముద్రాల విద్యాచరణ్
కోశాధికారి : కుసుమ వెంకన్న

**కృతజ్ఞతలు..**

తెలంగాణ రాష్ట్రానికి ఎన్నికలు నిర్వహించినందుకు ఎన్నికల ఇంచార్జ్, కేంద్ర కమిటీ సభ్యులు కిలో రాంబాబు గారికి మరియు యూత్ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు అచ్యుత్ రాజ్, గోమాస సందీప్‌లకు కృతజ్ఞతలు.

మా ఎన్నికను ఆమోదించి,అవసరమైన మార్పు చేర్పులను చేసి మాతో ప్రమాణస్వీకారం చేయించినందుకు వ్యవస్థాపకులు డాక్టర్ బైరి నరేష్, సుజాత టీచర్‌లకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. మేము మీరు చూపిన మార్గంలో సమిష్టిగా కృషి చేసి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలకు మన ఉద్యమాన్ని విస్తరిస్తాము. నిరంతరం ప్రజలను చైతన్యపరచడంలో ముందుంటామని ప్రకటిస్తున్నాము.

ఇట్లు
నూతన తెలంగాణ రాష్ట్ర కమిటీ
మూఢనమ్మకాల నిర్మూలన సంఘం



**వుదయం తిరుమలాయపాలెం**

ఖమ్మం జిల్లా, తిరుమల పాలెం మండలం, పైనంపల్లి గ్రామానికి చెందిన, లక్ష్మి ప్రసాద్. గట్టిగండ్ల తెలంగాణ రాష్ట్రా మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర సహాయక కార్యదర్శి గా ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నికయ్యారు. గత రెండున్నర సంవత్సరాలుగా మూఢనమ్మకాల నిర్మూలన కోసం లక్ష్మి ప్రసాద్ విశేషంగా కృషి చేస్తున్నారు. వివిధ రాష్ట్రంలో, అనేక జిల్లాలలో పర్యటించారు. సౌత్ ఇండియాలో తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర ముంబై, కర్ణాటక బెంగళూరు, ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం విజయవాడ, తెలంగాణ మరియు రాయల సీమ లల్లో లక్ష్మి ప్రసాద్ అలు పెరగని బాటసారిగా తిరుగుచూ మూఢనమ్మకాల నిర్మూల సంఘానికి కృతనిశ్చయంతో పని చేస్తున్నారు. ప్రకృతి దర్శనం కార్యక్రమాలు నిర్వహించారు కులాంతర మతాంతర దండల పెళ్లిలను సమన్వయం చేశారు. మూఢనమ్మకాల సంఘటనలు జరుగుతాయో అక్కడికి తను వేగంగా స్పందిస్తూ ఆయా ప్రాంతాలకు వెళ్ళి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. కూకట్ పల్లిలో మ్యాజిక్ శిక్షణ పూర్తి చేసుకున్న లక్ష్మి ప్రసాద్ సంఘం ఆద్వర్యంలో జరిగిన కూకట్ పల్లి, ఉండవల్లి, మోకిల్లా, చేవెళ్ల లలో జరిగిన శిక్షణా తరగతుల్లో క్రియాశీలకపాత్ర పోషిస్తూ వాటికి నాయకత్వం వహించారు. గత సెప్టెంబర్లో ముంబైలో జరిగిన జాతీయ మహాసభలలో కమిటీ సభ్యులుగా, సంఘం నిర్మాణంలో, విస్తరణలో కార్యక్రమాల నిర్వహణలో క్రియాశీలకంగా పని చేసి తెలంగాణ రాష్ట్ర సహాయక కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రెండు సంవత్సరాల పాటు తాను ఈ భాధ్యతలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు డా. బైరి నరేష్ సుజాత టీచర్ లు తనకు శుభాకాంక్షలు తెలిపారు. సహాయక కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ మన ప్రధాన లక్ష్యం మూఢనమ్మకాలను నిర్మూలించడం ప్రజలను చైతన్యపరచడం దానికోసం మరింత అంకితభావంతో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానని తెలియజేశారు. తనపై నమ్మకం తో ఇంత బాధ్యతా యుతమైన పదవిని నాకు అప్పజెప్పి ప్రోత్సహిస్తున్న మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపకులకు లక్ష్మి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో పలు ప్రజాసంఘాల వారు ఆ గ్రామ ప్రజలు గట్టిగుండ్ల. లక్ష్మి ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు ప్రాథమిక చదవు నైపుణ్యాలు తప్పనిసరిగా నేర్పించాలి...

**– జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



మెట్ పల్లి మార్చి 05 (వుదయం విలేఖరి): మెట్ పెల్లి పట్టణం లో గల ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ గురువారం ఆకస్మికంగా సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థుల చదువుతున్న తీరును స్వయంగా పరీక్షించి 9వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి సరిగా చదవలేకపోవడం గమనించి ప్రధానోపాధ్యాయురాలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యార్థులకు కనీస ప్రాథమిక చదవు నైపుణ్యాలు కూడా రాకపోవడం ఆందోళనకరమని పేర్కొంటూ ప్రధానోపాధ్యాయురాలిని ప్రశ్నించారు పాఠశాలలో ప్రతి విద్యార్థికి సరైన విధంగా చదవడం నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ 30 రోజులలోగా ప్రతి విద్యార్థికి కనీసం చదవడం రావాలని లేకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు మరోసారి సారి పాఠశాల సదర్శించే లోపు పరిస్థితి మెరుగుపడకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పని చేసి బోధనలో నాణ్యతను పెంచాలని ప్రతి విద్యార్థి చదువులో ముందుకు రావడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు ఈ పరిశీలనలో ఎస్సీ వెల్ఫేర్ రాజ్ కుమార్ విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ధరూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం...



జగిత్యాల మార్చి 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి లింగం ప్రణీత దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని గురువారం గృహప్రవేశం నిర్వహించగా కొత్తపల్లి లింగం ప్రణీత దంపతుల ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కొత్తపల్లి లింగం ప్రణీత కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేసి అనంతరం చీరను కానుకగా అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలకు అండగా ఉంటుందన్నారు అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ది చేకూరాలని ఫేస్ రికాగ్నిజ్ ద్వారా సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు అనర్హులను తొలగించి అర్హులకు అందించడమే ముఖ్య లక్ష్యం అన్నారు గత ప్రభుత్వం గృహ లక్ష్మీ గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో బేస్ మెంట్ వరకు పూర్తి అయిన వారికి 4 లక్షలు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులన్నారు డబల్ బెడ్ రూం ఇండ్ల డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజల సహకారం కూడా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు సర్పంచ్ శీలం సురేందర్ ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్ ఎంపీఓ వాసవీ కార్యదర్శి అజయ్ మాజీ సర్పంచ్ లు ప్రభాకర్ మల్లేశం సర్పంచ్ లు గోడిసెల గంగాధర్ సంగేపు మహేష్ మాజీ ఉప సర్పంచ్ మహేష్ వార్డు సభ్యులు అర్బన్ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రేరణనిచ్చినఐజ మున్సిపల్ ఛైర్మన్ సీఎం సురేష్



అలంపూర్ మార్చి 05 (వుదయం ప్రతినిధి): ఐజ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాయ్స్)లో "తక్కువ భయం, ఎక్కువ ఏకాగ్రత, మెరుగైన ఫలితాలు" అనే అంశంపై విద్యార్థులకు ప్రేరణాత్మక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రధానోపాధ్యాయులు రాములు ఆహ్వానం మేరకు ఐజ మున్సిపాలిటీ ఛైర్మన్ సీఎం సురేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ బృందం కలిసి మున్సిపల్ ఛైర్మన్ సీఎం సురేష్ ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తమ పాఠశాలలో చదివిన ఒక విద్యార్థి ఈరోజు ఐజ పట్టణానికి ప్రథమ పౌరుడిగా ఎదగడం తమకు ఎంతో గర్వకారణమని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ తాను ఇదే బాయ్స్ హై స్కూల్‌లో ఒక సాధారణ విద్యార్థిగా చదివానని, అదే పాఠశాలకు ఈరోజు ముఖ్య అతిథిగా రావడం తనకు ఎంతో గర్వంగా ఉందని, ఇది తన జన్మ సుకృతమని పేర్కొన్నారు. తన విద్యాభ్యాస కాలంలో తనకు మార్గనిర్దేశం చేసిన గురువులను స్మరించుకుంటూ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం, పాఠశాలలో చదువులో, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచిన కొంతమంది విద్యార్థులను మున్సిపల్ ఛైర్మన్ సీఎం సురేష్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందిస్తూ, ప్రతి విద్యార్థి కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానాలను చేరాలని ప్రోత్సహించారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ ఆయన మాట్లాడుతూ, పరీక్షల సమయంలో భయం లేకుండా ఒక మంచి ప్రణాళికతో చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించగలమని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు విద్యే జీవితాన్ని మార్చే గొప్ప అవకాశమని చెప్పారు. ప్రస్తుతం చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, ఆర్డీవో, పోలీస్ అధికారులు వంటి ఉన్నత పదవులను సాధించాలని ఆకాంక్షించారు. అలాగే సమాజానికి సేవ చేసే గొప్ప వ్యాపారవేత్తలుగా, నాయకులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమం చివరలో మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయం ప్రభుత్వ స్థాయిలో గానీ, వ్యక్తిగతంగా గానీ పూర్తిస్థాయిలో అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ శ్రీనివాస్ అడిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. భయాన్ని తగ్గించి, ఏకాగ్రతను పెంచి, క్రమశిక్షణతో కష్టపడితే ప్రతి విద్యార్థి తన భవిష్యత్తును విజయవంతంగా నిర్మించుకోగలడు. విద్యే మన జీవితాన్ని మార్చే మహత్తర శక్తి అని తెలిపాడు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ బాయ్స్, జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను సన్మానించిన జర్నలిస్టులు



గద్వాల మార్చి 05 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు తెలుగు వీరన్న ఆధ్వర్యంలో జర్నలిస్టులు. జోగులాంబ గద్వాల జిల్లా సూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రిజ్వాన్ భాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు జాన్, వరప్రసాద్, రాముడు, రవికుమార్, అమర్, తులసిరాం, సతీష్, వీరేశ్ లు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులుగా పదోన్నతి పొందుతున్న వేం నరేందర్ రెడ్డి



కోరుట్ల మార్చి 05 (వుదయం ప్రతినిధి) రాజ్యసభ సభ్యుడిగా పదోన్నతి పొందుతున్న శుభ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు.

# మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ...

**– జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



మెట్ పల్లి మార్చి 05 (వుదయం విలేఖరి) మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు కార్యాలయంలో జరుగుతున్న పన్నుల వసూళ్ల ప్రక్రియపై ఆయన సమగ్రంగా సమీక్ష నిర్వహించారు మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను నీటి పన్ను ఇతర పన్నుల వసూళ్ల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సమయానికి అందేలా పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వసూళ్లను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎక్కువ కాలంగా బకాయిలు ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి వసూళ్లు చేయాలని ఆదేశించారు మున్సిపల్ పరిధిలో పన్నుల వసూళ్లలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని ప్రజలకు అవగాహన కల్పిస్తూ పన్నులు చెల్లించేలా ప్రోత్సహించాలని తెలిపారు మున్సిపల్ సేవలను మెరుగుపరచడంలో పన్నుల వసూళ్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు ఈ తనిఖీలో మున్సిపల్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ...

**– ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత**



జగిత్యాల మార్చి 05 (వుదయం ప్రతినిధి): మల్యాల మండలం రాజారాం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు ఇట్టి గ్రామ సభకు ముఖ్యఅతిథిగా జిల్లా ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత హాజరై ఎన్హెచ్563 రోడ్డు విస్తరణ భూసేకరణలో భాగంగా భూములు కోల్పోతున్న వారి గురించి సందేహాలు అడిగి వారి సందేహాలు నివృత్తి చేశారు ఇట్టి గ్రామసభలో గ్రామ సర్పంచ్ విజయ్ తహసిల్దార్ వసంత ఆర్ఐ తిరుపతి జిపిఓ ప్రవీణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం...

- **మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శ్రమదానం...**
- **మున్సిపల్ ఛైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**
- **మున్సిపల్ కమిషనర్ రవీందర్**
- **మున్సిపల్ వైస్ ఛైర్మన్ షాహిద్**



కోరుట్ల మార్చి 05 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తేదీ 6 3 2026 నుండి తేదీ 19 6 2026 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలో అన్ని వార్డుల యందు పలు కార్యక్రమాలు నిర్వహించబడును ఇట్టి కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శ్రమదానం చేసి కార్యాలయ ఆభరణాన్ని శుభ్రం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ వైస్ ఛైర్మన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి...

**– జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



మెట్ పల్లి మార్చి 05 (వుదయం విలేఖరి) మెట్ పెల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని ఆయన సమీక్షించి లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణానికి ఉపయోగిస్తున్న ఇటుకలు ఇసుక సిమెంట్ వంటి సామగ్రి ధరలు వాటి నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు ఇండ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించాలని సూచించారు నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రభుత్వ నిధులు కూడా త్వరగా విడుదల అవుతాయని అందువల్ల లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు అధికారులు కూడా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహకారం అందించాలని ఆయన ఆదేశించారు.

ఈ పరిశీలనలో హౌసింగ్ అధికారి పీడీ ప్రసాద్ మెట్పల్లి ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పై కేంద్రం విధించిన ఆంక్షలు సడలించాలి.

**- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మార్చి 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విచ్చేసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని కోరారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లు వారి బాధ్యతలు నిర్వర్తించాలంటే గ్రామ ప్రజల సహకారం ముఖ్యమైనది గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత త్రాగునీరు వీధి దీపాలు తదితర ముఖ్య వసతులు సక్రమంగా అందించే విధంగా ప్రజాప్రతినిధులు ప్రాధాన్యం ఇవ్వాలని వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా త్రాగునీటి వృధాను అరికట్టాలని గ్రామాల్లో డంపింగ్ యార్డ్ నిర్వహణ పటిష్టంగా అమలు చేయాలని గ్రామంలో చెత్త సేకరణలో తడి పొడి చెత్త వేరుగా చేసి ప్రజల నుండి తీసుకోవాలని తద్వారా గ్రామంలో కంపోస్టు ఎరువు తయారు అవుతుందని గ్రామానికి లాభం చేకూరుతుందన్నారు గ్రామంలో ప్లాస్టిక్ వేరు చేసి ఇవ్వడం ద్వారా రీసైక్లింగ్ చేసే అవకాశం ఉంటుందని చెత్త తో పాటే ఇవ్వడం వల్ల కరగదు అన్నారు గ్రామాల్లో వేసవి సమయంలో పల్లె ప్రకృతి వనాలు మొక్కలు చెట్ల పరిరక్షణకు ప్రాముఖ్యత ఇస్తూ నీటితడులు అందించాలని ప్రతి వారం గ్రామాల్లో డ్రై డే నిర్వహించి నిలువ నీటిని శుభ్రం చేయడం ద్వారా రోగాలు రాకుండా దోమలు పెరగకుండా చూడవచ్చు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు అధికారులు ప్రభుత్వం రూపొందించిన అంశాలకు అనుగుణంగా పని చేస్తూ ప్రభుత్వ అధికారుల ద్వారా సమన్వయం చేసుకొని గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకోవాలన్నారు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ రూపంలో పన్నులు చెల్లిస్తుందని తెలంగాణ రాష్ట్రానికి 40 శాతం ఇస్తుందని హక్కుగా రావాల్సిన వాటా మాత్రమే మనకు వస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పేరు మార్చి కఠిన నిబంధనలు అమలు చేయడం వల్ల రాష్ట్రాలకు ఇబ్బందిగా మారిందని అట్టి నిబంధనలను సడలించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీవో వాసవి సుపరెండెంట్ శ్రీనివాస్ పిఆర్ ఏఈ విజయ్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినయ్ హౌసింగ్ ఏఈ భార్గవ్ సర్పంచులు మహేష్ గంగాధర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పన కార్డుల నమోదు.




జగిత్యాల మార్చి 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో గల రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ ఉపాధి కల్పన కార్డు నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధి కల్పనాధికారి బి సత్తెమ్మ విచ్చేశారు ఈ సందర్భంగా విచ్చేసిన విద్యార్థులకు ఎంప్లాయిమెంట్ కార్డు ద్వారా లభించే ప్రయోజనాలను వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల ఉ ద్యోగ అవకాశాలను వాటి సాధనకు ప్రణాళిక బద్ధమైన శిక్షణ ఏ విధంగా కొనసాగించాలి అనే అంశంపై ప్రసంగించి పలు సూచనలు చేశారు ఎంప్లాయ్మెంట్ కార్డు నమోదు చేసుకున్న విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలను అందజేశారు అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ కొక్కుల రాజేందర్ మాట్లాడుతూ ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆ ప్రకారం భవిష్యత్తు ప్రణాళిక నిర్ణయించుకోవాలని సూచించారు ఉపాధి కల్పనా కార్యాలయం ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్ చేయబడును కాబట్టి అందరూ ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పన అధికారి బి సత్యమ్మ ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్ అధ్యాపక బృందం ఉపాధి కల్పనా కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ నైనా కుమారి ప్రసన్న సదానందం తదితరులు పాల్గొన్నారు

# బీసీ వెల్ఫేర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ...

**- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



మెట్ పల్లి మార్చి 05 (వుదయం ప్రతినిధి) మెట్‌పల్లి పట్టణంలోని బీసీ వెల్ఫేర్ పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన వసతి సౌకర్యాలు భోజన ఏర్పాట్లను పరిశీలించారు విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు హాస్టల్ గదులు వంటగది భోజనశాలను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులదని పేర్కొన్నారు విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా ఉ పాధ్యాయులు కృషి చేయాలని హాజరు శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు పాఠశాలలో ఎలాంటి లోపాలు ఉండకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ పరిశీలనలో ఎస్సీ వెల్ఫేర్ రాజకుమార్ విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 05(వుదయం జిల్లా ప్రతినిధి):**



పారిశుద్ధ్య కార్యక్రమాలు, పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.6వ తేదీ నుండి ప్రారంభం కానున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు నేపథ్యంలో గురువారం వివిధ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు శుభ్రమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు.అలాగే వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సేవలను వేగవంతంగా అందించాలన్నారు. ప్రతి శాఖ తమ పరిధిలో ఉన్న పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.ఈ టెలీకాన్ఫరెన్స్‌లో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, డీపీఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ జోనా,డీఎల్పీఓ మల్లికార్జున రెడ్డి అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి, మార్చి 5 (వుదయం):-**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేసి లబ్ధిదారులకు త్వరితగతిన గృహప్రవేశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని నెరవేర్చడానికి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పనులను నాణ్యతతో పాటు నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని ఆయన తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు అవసరమైన సామాగ్రి, సాంకేతిక సహాయం, ఇతర మౌలిక వసతులు సమయానికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో పనుల పురోగతిని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని, లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణంలో చురుకుగా పాల్గొనేలా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. నిర్మాణ పనులు పూర్తయిన ఇళ్లకు వెంటనే గృహప్రవేశాలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.



# కాళేశ్వర ఆలయంలో మంత్రి దంపతులకు వివాహ వార్షికోత్సవ పూజలు



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 05(వుదయం జిల్లా ప్రతినిధి):**

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, అనంతరం శుభానంద పార్వతీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను సాదరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ,గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్ ఆలయ మాజీ డైరెక్టర్ లు మెంగాని అశోక్, గందేసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, మాజీ సర్పంచ్ బందెల సత్యమ్మ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవెల్లి నాగరాజు మాచెర్ల బ్రదర్స్, గందేసిరి మధుసూదన్, దూది వెంకటస్వామి, అరెవెల్లి సంతోష్, భక్తులు పాల్గొన్నారు.

# సొంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి





గ్రామీణ ప్రజల దీర్ఘకాలిక కల అయిన స్వంతింటి సాధన దిశగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సర్పంచ్ రామన్న, టైగర్ రమేష్, జీవన్, కిరణ్, అతిక్, సర్పంచులు, అలాగే మహమ్మద్ నగర్ మండల యువజన అధ్యక్షులు సంతోష్ రాథోడ్ కీలక పాత్ర పోషించారు...అలాగే సీనియర్ నాయకులు, గంజి హన్మాండ్లు, సిద్దు పటేల్, సాయ గౌడ్, ఇస్మాల్, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాలుగొనడం జరిగింది......మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రామానికి చెందిన పేదవారు కలలు కనే స్వంతింటి నిర్మాణానికి సంబంధించిన సమస్యలను ఆయన ముందుండి పరిష్కరించేందుకు కృషి చేశారు....గురువారం మహమ్మద్ నగర్ మండలంలోని గాలిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన అంశంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి గ్రామస్తులతో సమావేశమయ్యారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సహకారంతో ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణంలో అండగా నిలుస్తోందని తెలిపారు...అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.... గ్రామంలో మిగిలిన అర్హుల జాబితాను సిద్ధం చేసి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతం చేయనున్నట్లు పేర్కొన్నారు....ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు....

# నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 05 (వుదయం జిల్లా ప్రతినిధి)**



మహాదేవపూర్ ఉమ్మడి మండల మైనారిటీ అభివృద్ధి కోసం రూ. 1 కోటి 45 లక్షల నిధులను మంజూరు చేసిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ మహాదేవపూర్ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి, కృతజ్ఞతలు తెలిపారు గురువారం వారు వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ మహాదేవపూర్ ఉమ్మడి మండల ముస్లిం మైనారిటీ ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు, కాళేశ్వరం, అన్నారం, పంకెన, గ్రామాలతోపాటు మహాదేవపూర్ మండల కేంద్రంలోని జామా మస్జీద్, మదీనా మస్జీద్, కలిమ మస్జీద్,ల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఖబ్రస్తాన్ వద్ద సీసీ రోడ్డు మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి తో పాటు పలు నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని ఈ అభివృద్ధి కార్యక్రమాలు మైనారిటీ సమాజానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే, ఈ నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా నేడు ఉదయం 10:00 గంటలకు మహాదేవపూర్‌లో సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్, ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మహాదేవపూర్ మండలంలోని ప్రజలు, మైనారిటీ సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పెండింగ్ సిఎంఆర్ రైస్ బకాయిల పై సంబంధిత రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, మార్చి- 05 (వుదయం ప్రతినిధి)**

బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెండింగ్ సిఎంఆర్ రైస్ బకాయిల పై డిసిపి రాం రెడ్డి, అదనపు కలెక్టర్ డి.వేణ తో కలిసి సంబంధిత రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అనేక సార్లు గడువు ఇచ్చినప్పటికీ సిఎంఆర్ లక్ష్యం మేరకు బియ్యం ఇవ్వని రైస్ మిల్లర్లకు విధించిన జరిమానా రుసుము శనివారం నాటికి చెల్లించాలని లేనిపక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఖరీఫ్ ,రబీ సీజన్ సంబంధించి రికార్డుల మీద ఉన్న ధాన్యం మిల్లులు లో కనిపించడం లేదని, దీనికి సంబంధించి మిల్లర్ల నుంచి ధాన్యానికి సంబంధించిన బకాయిలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. బకాయిలు చెల్లించని మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు బ్లాక్ లిస్టులో పెడతామని కలెక్టర్ హెచ్చరించారుడిఫాల్టర్లుగా గుర్తించడం విలువలకు సంబంధించి ఓనర్లు, డైరెక్టర్, లీజు దారులు, కుటుంబ సభ్యుల ఆస్తులపై లావాదేవీలు జరగకుండా కట్టడి చేస్తామని అన్నారు. *డిసిపి రాంరెడ్డి మాట్లాడుతూ, రైస్ మిల్లర్లు డిఫాల్టర్లుగా మారితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని, అనవసరంగా జైలు కు వెళ్ళాల్సి వస్తుందని, అటువంటి పరిస్థితి తెచ్చుకోకుండా బకాయిలు సకాలంలో చెల్లించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఎసిపి రమేష్ పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లిచే జారీ చేయనైనది.



# ఇంటర్ మొదటి సంవత్స ఏడవ రోజు పరీక్ష ప్రశాంతం

- **ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**
- **ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథమెటిక్స్ ఐబి/ జంతు శాస్త్రం/ చరిత్ర పరీక్షకు (96%) మంది విద్యార్థులు హాజరు**

**పెద్దపల్లి, మార్చి-05 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ఏడవ రోజు గురువారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఏడవ రోజు ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథమెటిక్స్ ఐబి / జంతు శాస్త్రం/ చరిత్ర భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4306) మంది హాజరు కావాల్సి ఉండగా, (4176)మంది హాజరు కాగా,(130) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఏడవ రోజు 96శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లిచే జారీ చేయనైనది.



# యాదవ చారిటబుల్ ట్రస్ట్ భవన నిర్మాణ భూమి పూజ

**పెద్దపల్లి ఫిబ్రవరి 05 (వుదయం ప్రతినిధి) ;**

ఈరోజు పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి లోని 11వ వార్డు లో యాదవ చారిటబుల్ ట్రస్ట్ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య గారు ,11వ వార్డ్ కౌన్సిలర్ పూదరి అనూష మహేందర్ గారు ,యాదవ సంఘం నాయకులు, మారం తిరుపతి యాదవ్,మేకల మల్లేశం యాదవ్, గంట రాములు యాదవ్,సందనబోయిన రాజేందర్ యాదవ్, తమ్ముడబోయిన ఓదెలు యాదవ్,,రాజాం కొమురయ్య యాదవ్, బత్తిని లక్ష్మయ్య యాదవ్, కొమ్ము సంపత్ యాదవ్, అట్ల లక్ష్మయ్య యాదవ్ మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు



# 1962 సంచార పశు వైద్య సేవలపై ఉన్నతాధికారుల పరిశీలన

- **మూగజీవాలకు తక్షణ వైద్యం అందించాలని సూచనలు**

**చేవెళ్ల, మార్చి 05 (వుదయం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జీవీకే ఈఎమ్ఆర్ఐ సంస్థ నిర్వహిస్తున్న 1962 సంచార పశు వైద్యశాల టోల్ ఫ్రీ సేవలు మూగజీవాలకు అత్యవసర సమయంలో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాయని జిల్లా మేనేజర్ షేక్ జాన్ షాహిద్ తెలిపారు.చేవెళ్లలో పని చేస్తున్న 1962 సంచార పశు వైద్యశాల అంబులెన్స్ సేవలను రాష్ట్ర ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. భగీష్ మిశ్రా గురువారం సందర్శించి సమగ్రంగా పరిశీలించారు .ఈ సందర్భంగా అంబులెన్స్‌లో ఉన్న వైద్య పరికరాలు, మందులు, సేవలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజల నుంచి సమాచారం అందిన వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకుని మూగజీవాలకు తక్షణ వైద్యం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సేవలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ సేవలను సమర్థవంతంగా నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం కీలకంగా ఉందని అధికారులు తెలిపారు. అలాగే చేవెళ్లలో సేవలందిస్తున్న 1962 సంచార పశు వైద్యశాల సిబ్బంది పారావెట్ రాజు, పైలట్ నర్సింలును అభినందించారు .ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్, రంగారెడ్డి జిల్లా మేనేజర్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ శాఖ పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, మార్చి 05 (వుదయం ప్రతినిధి)**

రెవెన్యూ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సమీక్ష నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం 99 రోజుల కార్యాచరణ రెవెన్యూ శాఖ లో అమలు చేయాలని అన్నారు. రెవెన్యూ శాఖలో ఎక్కడ కూడా పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలని అన్నారు. మార్చి 6 నుంచి వచ్చే దరఖాస్తులు మరో 15 రోజుల లోగా డిస్పోస్ కావాలని అన్నారు.డిజిటల్ పద్ధతిలో జనగణన కార్యక్రమం ఉంటుందని, ఏప్రిల్, మే నెలలో హౌజ్ లిస్టింగ్ కార్యక్రమం నిబంధనల ప్రకారం పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సంబంధించి ఎస్.ఐ.ఆర్ అమలు ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అవసరమైన ప్రిపరేటరీ పనులు పూర్తి చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు

బి.గంగయ్య, సురేష్ , కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, తహసిల్దార్ లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితం

- **కరీంనగర్ పోలీస్ కమిషనర్ పై : ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్.**

**కరీంనగర్, మార్చి 05 (వుదయం ప్రతినిధి) :**



సమాజ హితం కోసం, కుల, మతాల కతీతంగా అహర్నిశలు పని చేస్తున్న కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలంపై, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని, సిపి పై ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సుద్దపూస కాదని, అతడు ఒక బ్లాక్ మెయిలర్ అని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. వీణవంకలో సమ్మక్క సారక్క జాతర అంశంపై, ఇటీవలే జరిగిన ఘటనలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎంతటి వారైనా, చట్టం ఎవరికి చుట్టం కాదని నిరూపించిన సమర్థవంతమైన అధికారి గౌస్ ఆలంపై కక్షగట్టి, ముందుగా తురుకోడని కులం, జాతి పేరుతో దుర్భాషలాడి, 2014లో బిఆర్ఎస్ అధికారంలో వచ్చినాటి నుంచి 2023 వరకు 9 ఏండ్ల పాలనలో ఎస్పీలు, సిపిలు ఎందరో పనిచేసి, మారినప్పటికీ ఆనాడు ఎవరిపై విమర్శలు చేయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, ఇప్పుడు సిపి గౌస్ ఆలంపై లేనిపోని ఆరోపణలు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆపార్టీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని,భూ ఆక్రమణలు చేసి, స్థానికులను భయభ్రాంతులకు గురిచేసి జైలుకు వెళ్లి వచ్చారని, ఒకఎమ్మెల్యే, మాజీ మంత్రి అనుచరులు దేశం విడిచి వెళ్లిన సంఘటనలను గుర్తు చేశారు. తక్షణమే బిఆర్ఎస్ పార్టీ పెద్దలు స్పందించి కౌశిక్ రెడ్డి లాంటి బ్లాక్ మెయిలర్లను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. రెండు పర్యాయాలు ముస్లింల ఓట్లతో బీఆర్ఎస్ పార్టీ గెలిచిందని గుర్తు చేశారు. గంగాజమున తహజీబ్ను కాపాడే పనిలో కేసీఆర్, కేటీఆర్ ఉంటే, ముస్లింలను కులం పేరుతో దూషిస్తూ, కౌశిక్ రెడ్డి పార్టీని బద్నాం చేస్తున్నాడని దుయ్యబట్టారు. కౌశిక్ రెడ్డి కరీంనగర్ వస్తే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కరీంనగర్ సీపీకి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.




# ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- **పటాన్చెరువు ఎమ్మెల్యే జిఎంఆర్**
- **ఉన్నత పాఠశాల భవనం ప్రారంభోత్సవం**

**జిన్నారం మార్చి 5(వుదయం ప్రతినిధి)**

ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని పటాన్చెరువు ఎమ్మెల్యే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం జిన్నారం మున్సిపల్ కేంద్రంలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పరిశ్రమల సహకారంతో విద్యాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాణ్యమైన విద్య వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ కౌన్సిలర్లు నాయకులు పరిశ్రమ ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా ప్రమాణాల పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, మార్చి 05 (వుదయం ప్రతినిధి)**



రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా Arrive Alive థీమ్ తో చేపడుతున్న కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.


గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ లక్ష్యంగా జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, గత సంవత్సరంతో పోల్చితే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గాయని, ఇదే దిశగా అధికారులు మరింత మెరుగ్గా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

99 రోజుల కార్యాచరణలో భాగంగా ArriveAlive పేరిట ప్రభుత్వం ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు నిర్ణయించిందని, మన పెద్దపల్లి జిల్లాలో ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రహదారుల మీద ప్రమాదాలు జరిగితే 10 నిమిషాల వ్యవధిలో అంబులెన్స్ వచ్చే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్&బీ భావ్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్, ట్రాఫిక్ పోలీసులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

# ప్రైవేట్ ఆస్పత్రుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలి

**పెద్దపల్లి ఫిబ్రవరి 05 (వుదయం ప్రతినిధి)**



ఈరోజు జిల్లా కలెక్టర్ గారి ఛాంబర్ లో క్లినిక్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 ప్రకారం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ యొక్క సమావేశం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారి చైర్ పర్సన్ గా వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు ప్రైవేట్ ఆస్పత్రులను క్రమంగా తనిఖీ చేయాలని అన్నారు. జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్2010ను పూర్తిస్థాయిలో ఇంప్లిమెంట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫైర్ ఎక్స్టెన్షర్ ల గ్యాస్ వ్యాలిడిటీ పూర్తి అయినచో మళ్లీ గ్యాస్ ఫిల్లింగ్ చేసుకునేలా ఆదేశించాలని అన్నారు. ఈ సమావేశంలో 11 ఫెసిలిటీస్ మరియు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి అనుమతించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, ఎ సి పి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్, ఐఎంఏ సెక్రెటరీ డాక్టర్ ప్రణీత్ పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి

# 4 లక్షల సబ్సిడీతో వ్యవసాయ డ్రోన్లు

- **ఎస్.విజయ చంద్ర,సహాయ వ్యవసాయ సంచాలకులు**

**మధిర మార్చి 5, వుదయం ప్రతినిధి;**



తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే కాకుండా ,సాగులో లేటెస్ట్ టెక్నాలజీనిప్రవేశ పెట్టేందుకు డ్రోన్లను నలభై శాతం సబ్సిడీ తో ఇచ్చుటకు నిర్ణయించడం జరిగింది .రైతులకు శ్రమ తగ్గించి,దిగుబడి పెంచడమే ఈ పథకం వెనుక ఉన్న లక్ష్యం. ఒక్కో డ్రోన్ కొనుగోలుపై 40 శాతం సబ్సిడీ లేదా గరిష్టంగా రూ.4 లక్షల వరకు రాయితీ ఇవ్వనున్నారు.ఈ పథకంలో మొదటి విడతలో భాగంగా మధిర డివిజన్ లో రెండు డ్రోన్లను సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుంది. నేరుగా రైతులకే కాకుండా,రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలకు,మహిళా సంఘాలకు మంజూరు చేయడం జరుగుతుంది.వ్యవసాయంలో డ్రోన్ల తో పొలాల్లో పురుగుమందులు,సూక్ష్మ పోషకాలను పిచికారీ చేయడానికి కేవలం నిమిషాల్లోనే ఆ పని పూర్తి చేయవచ్చు. దీనివల్ల సమయం దాదాపు 80 శాతం వరకు ఆదా అవుతుంది.అంతే కాకుండా, మందులు పంట అంతటా సమానంగా పడటం వల్ల పురుగుల ఉధృతి తగ్గి దిగుబడి పెరుగుతుంది. కూలీల కోసం వెతకాల్సిన అవసరం లేకుండా, ఖర్చు కూడా భారీగా తగ్గుతుంది.ఈ పథకం కింద లబ్ధి పొందలనుకునే రైతులు తమ మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయాల్లో సంప్రదించి దరఖాస్తు చెయ్యవచ్చు.సబ్సిడీ శాతం, అర్హతలు,దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో ఉంటాయన్నారు.వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు మంజూరు చేయబడునని ఎస్ విజయ చంద్ర సహాయ వ్యవసాయ సంచాలకులు తెలిపారు.

# కేసుల నుండి విముక్తి అనంతరం తిరుమలకు కాలినడక యాత్ర ప్రారంభించిన కవిత



**చేవెళ్ల, వుదయం**

తనపై నమోదైన కుట్రపూరిత కేసుల నుండి విముక్తి లభించడంతో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనార్థం అలిపిరి నుండి కాలినడక యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయం గెలిచిందని, సత్యానికి విజయమే సాధ్యమైందని తెలంగాణ జాగృతి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుతో న్యాయ విజయం కేంద్ర దర్యాప్తు సంస్థలు కవితపై మోపిన కేసులను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేయడం పట్ల తెలంగాణ జాగృతి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలతో నమోదైన కేసులకు న్యాయస్థానం క్లీన్ చిట్ ఇవ్వడం సత్యానికి లభించిన విజయమని కప్పాటి పాండురంగారెడ్డి పేర్కొన్నారు. ఈ న్యాయ విజయం అనంతరం తన మొక్కును తీర్చుకునేందుకు కవిత తిరుపతి అలిపిరి నుండి తిరుమల గిరులకు నడక యాత్ర చేపట్టినట్లు తెలిపారు.

అలిపిరి వద్ద ఘన స్వాగతం, అలిపిరి మెట్ల మార్గం వద్ద కవితకు తెలంగాణ జాగృతి నాయకు లు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సంపత్ గౌడ్, మేడ్చల్ –మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు డి. వీరన్న పాల్గొన్నారు. అలాగే తెలంగాణ జాగృతి నాయకులు చలసాని విష్ణుమూర్తి, కుమ్మరి శివశంకర్, ప్రకాశ్, ఉండెల బాబురావు, శ్రీశైలం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కవితపై నమోదైన కేసులు పూర్తిగా రాజకీయ కుట్రేనని కోర్టు తీర్పుతో స్పష్టమైందన్నారు. అగ్నిపరీక్షను ఎదుర్కొని మరింత బలంగా బయటకు వచ్చిన కవిత, రాబోయే రోజుల్లో ప్రజాసేవ లక్ష్యంగా నూతన రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. శ్రీవారి దర్శనం అలిపిరి మెట్ల మార్గం ద్వారా భారీ అనుచర గణంతో నడక యాత్ర సాగించిన కవిత తిరుమల చేరుకున్నారు. మార్చి 6 ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. న్యాయ విజయం మరియు భవిష్యత్ రాజకీయ ప్రస్థానానికి శ్రీవారి ఆశీస్సులు కోరుతూ ఈ యాత్ర చేపట్టినట్లు పాండురంగారెడ్డి తెలిపారు.

# కూరగాయల సాగుతో అధిక లాభాలు




**వట్టిపల్లి వుదయం**

మండల కేద్రం వట్టిపల్లి రైతు వేదిక నందు ఆత్మ కమీటి రాయికోడ్ డివిజన్ వారి ఆధ్వర్యంలో వట్పల్లి గ్రామానికి చెందిన మహిళలకు కెపాసిటీ బిల్డింగ్ లో భాగంగా మిద్దె తోటల పెంపకంపై అవగాహన కల్పించడం జరిగింది.మిద్దె తోటల సాగులో పండించగలిగే కూరగాయల సాగులో విత్తనం పెట్టే నుండి పంట వచ్చేవరకు సాగులో పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. సాగులో ట్రైకోడెర్మా, సుడోమోనాస్, PSB వంటి జీవన ఎరువులు వాడి కూరగాయ పంటలలో పురుగుమందుల అవశేషాలు లేకుండా నాణ్యమైన ఆహార ఉత్పత్తులను పండించాలని సూచించారు. అలాగే నూతనంగా ప్రవేశపెట్టబడిన యూరియా యాప్ లో బుకింగ్ విధానం గురించి తెలియజేశారు. ఆత్మ కమిటీ చైర్మన్ కర్చుర్రావ్ మాట్లాడుతూవ్యవసాయంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైందని పెరటి తోటలో కూరగాయలు సాగు చేయడం వలన కూరగాయల కొనుగోలు మీద పెట్టే ఖర్చు తగ్గించుకోవడంతోపాటు కుటుంబ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్, ఉపసర్పంచ్ అహ్మద్హుస్సేన్,ఏపిఎం చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు దిగంబర్ రావు, నాగయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ పాటిల్, ఖాజా, సంగారెడ్డి, గ్రామమహిళలు, రైతులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కౌన్సిలర్ పూర్ణ చారి

**పరకాల, వుదయం:**


## బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ




పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన యాట నాగరాణి (ముదిరాజ్) అనే మహిళ అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందింది.

ఆమెకు ఇద్దరు చిన్నపిల్లలు ఉండగా కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో స్థానిక 9వ వార్డు కౌన్సి లర్ బెజ్జంకి పూర్ణ చారి గురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులను అందజేశారు. చిన్నపిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, బీజేపీ నాయకులు దార్నా నారాయణదాసు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర నాయకులు



**పరకాల, వుదయం:**

పరకాల నియోజకవర్గం దామెర మండల్ ఊరుగొండ గ్రామానికి చెందిన జనుపాల రజిత– శ్రీను గార్ల పుత్రిక శ్రీలేఖ–సాయి కల్యాణ్ వివాహం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక అందజేసి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఏమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పౌడల మధుకర్, శక్తికేంద్ర ఇంచార్జి గండు పరుశురాం, బీజేవైయం మండల సోషల్ మీడియా కన్వీనర్ ముత్యాల రాజశేఖర్, బూత్ అధ్యక్షులు గండు అన్వేష్, సాంబారీ చరణ్, మోటె రవి, రచన, విఘ్నేష్ , మనోజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే ప్రభుత్వ లక్ష్యం

**ఖానాపురం, వుదయం:**

## ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్ నేటి క్యాంపు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా వైద్య అధికారి సాంబశివరావు



ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంతోపాటు ప్రజలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వైద్య అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ బి సాంబశివరావు ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి నేడు శుక్రవారం నిర్వహించే మెగా హెల్త్ క్యాంపు ఏర్పాట్లను వైద్య అధికారులతో కలిసి పరిశీలించి వైద్య బృందానికి నేటి క్యాంప్ పై పలు సలహా సూచనలు చేశారు. అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలను డిఎంహెచ్ఓ సందర్శించి నేడు నిర్వహించే హెల్త్ క్యాంప్ పై సంబంధిత ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందంతో మాట్లాడి విద్యార్థులకు అన్ని రకాల పరీక్షలు చేయించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ 99 రోజుల కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశాల మేరకు జిల్లాలోని ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపిక చేసి మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ, మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలకు అన్ని రకాల మెరుగైన వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించి మందులను ఉచితంగా అందజేస్తారని తెలుపుతూ, ఇట్టి మెగా హెల్త్ క్యాంపుకు మండలంలోని 21 గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలందరూ తప్పక హాజరై హెల్త్ క్యాంప్ ని విజయవంతం చేయాలని మండల ప్రజలకు తెలుపుతూ, ఈ నెల 6 నుంచి 12 వరకు హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు డిఎంహెచ్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య అధికారులు డాక్టర్ జ్యోతి, అరుణ్ జోషి, కళాశాల ప్రిన్సిపాల్ అనిత, కమ్యూనిటీ ఆఫీసర్ రాజయ్య, సీసీ నాగరాజు, హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి, దేవిక, ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాసచారి, నర్సింగ్ ఆఫీసర్ చిన్ని, సబిత, హెల్త్ అసిస్టెంట్ లు భాస్కర్, రాంప్రసాద్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర చాలా కీలకం



**కల్వకుర్తి, వుదయం**

ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు గురువారం ఆయన వు దయం పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్లు విలేకరి మిరియాల రాజయ్య తో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ ఉంటేనే పత్రికల మనుగడ సాధ్యమని స్వాతంత్ర ఉద్యమం నుండి నేటి వరకు పత్రికల పాత్ర ప్రధాన భూమిక పోషించిందని ఆయన అన్నారు.

# విద్యార్థి జీవితంలో టెన్త్ పరీక్షలు కీలకం..

**పరకాల, వుదయం:**

## పదవ తరగతి విద్యార్థి, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ



పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో స్థానిక పరకాల పట్టణంలోని "విద్యాలయ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలను పురస్కరించుకొని ఈరోజు ఉదయం మా తల్లి– తండ్రి క్రీ.శే. మడికొండ సారమ్మ–పోచయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్ –చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను మాట్లాడుతూ కష్టపడి ఉన్నత చదువులు అభ్యసించి చదివి, పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు, స్వంత ఊరుకు, దేశానికి, సేవ చేసే ప్రతిభవంతులుగా ఎదగాలని, విద్యావంతుడు ప్రపంచంలో ఎక్కడఉన్నా పూజింప బడుతాడని, ప్రతిఒక్కరూ ఉన్నత చదువులు చదివి శాసించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. అలాగే ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మడికొండ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులకు ఇది కీలక దశఅని, ఈ సమయంలో సరైన స్టడీ మెటీరియల్, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఏంతో అవసరమని, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరినారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మడికొండ బ్రదర్స్ ను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం శ్రీ. గోపి సార్, టీచర్ల బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పుట్టి ముంచింది మా నేతలే

**రామకృష్ణాపూర్, వుదయం**

## మున్సిపల్ ఎన్నికల్లో ఓటమికి పార్టీ నాయకుల స్వయంకృపరాధమే కమ్యూనిస్టులు ఎల్లప్పుడు మా వెంటే వివేక్ యువసేన నాయకులు మహంకాళి శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య



క్యాతన పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి పార్టీకి చెందిన ఒకరిద్దరి స్వలాభం కొరకు,స్వార్థపూరిత తప్పుడు నిర్ణయాల వల్ల పార్టీ ఓటమికి ముఖ్య కారణమైతే, మరి కొంత మంది కాంగ్రెస్ పార్టీ సొంత నాయకులు కారణమంటూ వివేక్ యువసేన నాయకులు మహంకాళి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, సత్యనారాయణ లు ఆరోపణలు చేశారు. పార్టీ ఓటమికి మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పూర్తి బాధ్యతలు వారే వహించాలని స్పష్టం చేశారు. మొన్నటి మునిసిపల్ ఎన్నికల్లో సిపిఐ పార్టీతో పొత్తుకు వెళితే చైర్మన్ పీఠం చేజారేది కాదని అన్నారు సిపిఐ పార్టీతో, కమ్యూనిస్టులతో మంత్రికి ఎప్పుడు తప్పుడు ఆలోచన లేదని వారిని ఎప్పుడు చిన్న చూపు చూడలేదని స్పష్టం చేశారు. స్థానికంగా ఉన్న కొందరు నాయకులు మంత్రి వివేక్ ని తప్పుదోవ పట్టించారని ఆరోపించారు.బాల్క సుమన్ మంత్రి వివేక్ వెంకటస్వామి పై ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో ఏ పార్టీకి చెందిన నాయకులను కూడా పోటీ చేయకుండా బాల్క సుమన్ బెదిరింపులకు గురి చేశారని గుర్తు చేస్తున్నామని అన్నారు. వివేక్ వెంకటస్వామి అభివృద్ధి పైనే ఆయన అహర్నిషలు కృషి చేస్తున్నారని తెలిపారు. కమ్యూనిస్టులు ఎప్పుడూ మా వెంటే ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకుల స్వయం నిర్ణయాల వల్లనే ఇలాంటి తప్పిదాలు జరుగుతున్నాయని, రామకృష్ణాపూర్ లో కాంగ్రెస్ పార్టీని పూర్తి ప్రక్షాళన చేయాలని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రికి విన్నవించారు.

# నూతన వధూవరులకు నూతన వస్త్రాలను అందజేసిన సర్పంచ్, ఉప సర్పంచ్



**ఖానాపురం, వుదయం:**

మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందినబండారు లక్ష్మిఉప్పలయ్య దంపతుల కుమార్తె వివాహానికి గ్రామ సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్ ఉప సర్పంచ్ ఆరే సంపత్ కుమారులు హాజరై నూతన వధూవరులు శ్రావణిరవికుమార్ పై అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన వస్త్రాలను నూతన వధూవరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం – ఉపశమనం అవగాహన సదస్సుకు హాజరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీజీ విద్యార్థులు




**కామారెడ్డి, వుదయం:**

ఆరోగ్య రంగంలో సోషల్ వర్కర్ల పాత్ర ఎంతో కీలకమని తెలంగాణ యూనివర్సిటీ సోషల్ వర్క్ విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా. కె. రాజేశ్వరి పేర్కొన్నారు. తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లోని సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో "ఆరోగ్యం–ఉపశమనంలో సోషల్ వర్క్ ప్రాక్టీస్‌పై అవగాహన సదస్సు" అనే అంశంపై నిర్వహించిన ప్రత్యేక సదస్సులో మట్లాడుతూ, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో సోషల్ వర్కర్ల పాత్ర, రోగుల మానసిక–సామాజిక సమస్యలను అర్థం చేసుకుని వారికి అవసరమైన సహాయాన్ని అందించడంలో తీసుకోవాల్సిన చర్యలు చాలా ముఖ్యమైనవి, కమ్యూనిటీ స్థాయిలో ఆరోగ్య అవగాహన పెంపు వంటి అంశాలు ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతాయన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ, సామా జిక శాస్త్ర విద్యార్థులు క్షేత్రస్థాయిలో వైద్య బృందంతో సమన్వయం, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులతో సమర్థవంతంగా పని చేసే విధానాలు అలవర్చుకుంటేనే సమాజసేవ చేయగలరని అన్నారు. ప్రజా ఆరోగ్య సేవలలో మానవీయ దృక్పథం అవసరం వంటి అంశాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సుకు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కు చెందిన సామాజిక శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ జి.శ్రీనివాసరావు, అధ్యాపకులు డా.జి.రమేష్, డా.పి బి సత్యం లు మాట్లాడుతూ, ఈ ప్రత్యేక అవగాహన సదస్సుద్వారా సోషల్వర్క్ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఆరోగ్య, ఉపశమన రంగంలో సోషల్ వర్క్ ప్రాక్టీస్‌పై విలువైన అవగాహన లభించిందని ఇటువంటి అవగాహన కార్యక్రమాలు సామాజిక శాస్త్ర విద్యార్థు ల వృత్తి జీవితానికి ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలకు చెందిన సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంతింటి కల.. సాకారమైన వేళ

**నిజాంసాగర్, వుదయం:**

పెద సోంతింటి కలను కాంగ్రెస్ పార్టీ నిజం చేస్తుందని మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. పేదవారు కలలు కనే స్వంతింటి నిర్మాణానికి సంబంధించిన సమస్యలను ఆయన ముందుండి పరిష్కరించేందుకు కృషి చేశారు.గురువారం మహమ్మద్ నగర్ మండలంలోని గాలిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన అంశంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సహకారంతో ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణంలో అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల నిర్మాణం జరిగేలాచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో మిగిలిన అర్హుల జాబితాను సిద్ధం చేసి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సర్పంచ్ రామన్న, టైగర్ రమేష్, జీవన్, కిరణ్, అతిక్, సర్పంచులు, అలాగే మహమ్మద్ నగర్ మండల యువజన అధ్యక్షులు సంతోష్ రాథోడ్ కీలక పాత్ర పోషించారు.

# సైబర్ నేరగాళ్ల మ్యూల్ అకౌంట్ల పై పోలీసుల ఉక్కుపాదం

**కరీంనగర్, వుదయం:**

తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ విభాగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్రాక్‌డౌన్ లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కమీషన్లకు ఆశపడి తమ బ్యాంకు ఖాతాలను సైబర్ నేరగాళ్లకు అప్పగించిన మ్యూల్ అకౌంట్ దారులను కమిషనరేట్ వ్యాప్తంగా గుర్తించారు.కరీంనగర్ లోని నాలుగు ప్రధాన బ్యాంకుల్లో మొత్తం 34 మ్యూల్ ఖాతాలను పోలీసులు గుర్తించారు. ఇప్పటికే 162 వరకు ఎన్.సి.ఆర్.పి పోర్టల్ ద్వారా ఫిర్యాదులు అందినట్లు, ఈ ఖాతాల ద్వారా సైబర్ నేరగాళ్లు దాదాపు 1000కి పైగా అక్రమ లావాదేవీలు జరిపినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇప్పటివరకు ఈ వ్యవహారంలో 20 కేసులు నమోదు చేయగా, నిందితులపై కొత్త చట్టం సెక్షన్ 112 బి.ఎన్.ఎస్ ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. ఈ అంశంపై గురువారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ కొందరు వ్యక్తులు ఏజెంట్లు ఆశజూపే స్వల్ప కమీషన్లకు లొంగి, తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతా వివరాలు, వాటికి లింక్ అయిన ఫోన్ నంబర్లను అపరిచితులకు అందజేస్తున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్లు బాధితుల నుండి దోచుకున్న సొమ్మును ఇతరుల ఖాతాల్లోకి (మ్యూల్ అకౌంట్లు) మళ్లించి, ఆపై తమ అవసరాలకు వాడుకుంటున్నారని వివరించారు. తెలియని వ్యక్తులకు మీ బ్యాంకు ఖాతాలను అద్దెకు ఇవ్వడం లేదా వివరాలు చెప్పడం నేరం. అలా చేసిన వారిని సైబర్ నేరగాళ్లకు సహకరించిన నేరస్థులుగానే పరిగణిస్తామని సీపీ తెలిపారు.ముఖ్యంగా అపరిచితులకు మీ బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు, లేదా ఓటిపి వివరాలు ఎట్టిపరిస్థితుల్లోనూ తెలియ చేయవద్దని తెలిపారు.నెలవారీ కమీషన్లు ఇస్తామంటూ మీ ఖాతాను వినియోగించుకుంటామని వచ్చే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరి ఖాతాలో అనుమానాస్పద లావాదేవీలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బ్యాంకు అధికారుల సమన్వయంతో మ్యూల్ ఖాతాదారుల పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, విచారణ వేగవంతం చేసి మిగిలిన నేరస్థులను కూడా త్వరలోనే పట్టుకుంటామని సమీక్షా సమావేశంలో సీపీ స్పష్టం చేశారు.




# లక్షెట్టిపేట్ గోదావరి పుష్కరఘాట్ల పరిశీలన



**లక్షెట్టిపేట్, వుదయం:**

గోదావరి నది పుష్కరాలు–2027 దృష్ట్యా గురువారం మంచిర్యాల డీసీపీ భాస్కర్ లక్షెట్టిపేట్ గోదావరి పుష్కర ఘాట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... పుష్కరాల ఏర్పాట్ల కోసం తీసుకుంటున్న చర్యలపై కార్యాచరణ రూపొందించాలని పోలీస్ అధికకారులకు సూచించారు. పుష్కరాలకు అధిక సంఖ్యలో పుణ్య స్నానాల కోసం భక్తులు పాల్గొంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఘాట్‌ల వద్ద భక్తుల రాకపోకలు, భద్రత ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ వంటి అంశాలను చూసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో పుష్కరఘాట్‌లను భక్తులు వినియోగించుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన సూచించారు.

# ఆర్కే కళాశాలలో విజయవంతమైన కామారెడ్డి జిల్లా యూత్ పార్లమెంట్

**కామారెడ్డి, వుదయం:**

## రాష్ట్ర స్థాయికి 5 గురు విద్యార్థుల ఎంపిక




పట్టణంలోని ఆర్కే డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ సౌత్ క్యాంపస్, టీయూ, మేరా యువభారత్ కామారెడ్డి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్–2026స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా mybharat.gov.in పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు ఆర్కే కళాశాలలో హాజరై ఇవ్వబడిన అంశంపై తమ యొక్క అభిప్రాయాలను, సూచనలను ఉపన్యసించడం జరిగింది. వికసిత్ భారత్ 2047 అనేది భారతదేశ అభివృద్ధి చెందినదిగా, ఆర్థికంగా, సామాజికంగా, సాంకేతికంగా అగ్రగామిగా నిలవాలని లక్ష్యంతో యువతకు అవకాశాలు, మహిళా సాధికారత వ్యవసాయం మొదలగు వాటిపై వాయిస్ ఆఫ్ యూత్ ద్వారా యువతలో దేశభక్తిభావాలను పెంపొందించడానికి భారత ప్రభుత్వం యువత యొక్క అభిప్రాయాలను, సూచనలను తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుమోహన్ ముఖ్య అతిథిగా, డివైఓ శైలి బెల్లాల్, డా. అంజయ్య, ఆర్కే సీఈఓ డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి, తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రొఫెసర్ అపర్ణ, ఇంటర్ నోడల్ ఆఫీసర్ షేక్ సలాం, డివైఎస్ ఓ రంగా వెంకటేశ్వర్ గౌడ్ అతిథులుగా విచ్చేయడం జరిగింది.



## నూతన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ని సన్మానించిన ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షు వాకిటి నరసింహులు

గద్వాల మార్చి 05 (వుదయం ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కు నూతనంగా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వాకిటి నరసింహులు ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కొండపల్లి రంగన్న, రేకులపల్లి సవారన్న, అమరవాయి రమేష్, తెలుగు బీచుపల్లి, తెలుగోని పల్లి, వీరేశ్, ఉమిత్యాల గట్టు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## తాటి బెల్లం చాయి, నాచురల్ జ్యూస్ సెంటర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సి.ఎమ్.సురేష్



అలంపూర్ మార్చి 05 (వుదయం ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని చిన్న తాండ్రపాడు చౌరస్తాలో గల జయరాజు ఆధ్వర్యంలో ప్రారంభమైన "తాటి బెల్లం కాఫీ, జ్యూస్ లవర్స్" షాపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ముఖ్య అతిథిగా హాజరై షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి దిశగా చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. అలాగే ఈ వ్యాపారాన్ని ప్రారంభించిన జయరాజుకు అభినందనలు తెలియజేసి విజయవంతంగా కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు,
పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## శుక్రవారం నుంచి "హెల్త్ మిషన్-100 డేస్ " కార్యక్రమాలు



గద్వాల మార్చి 05 (వుదయం ప్రతినిధి)
6.3.2026 నుండి 12.6.2026 వరకు తెలంగాణ ప్రభుత్వం, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డిపార్ట్మెంట్ వారు వివిధ ఆరోగ్య కార్యక్రమాలు హెల్త్ మిషన్-100 డేస్ కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జై. సంధ్యా కిరణ్మయి తెలిపారు.
ఈ కార్యక్రమాలు నాలుగు దశల్లో ఉంటాయని, మొదటి దశలో భాగంగా (1-30 రోజులు ) మాతా శిశు సంరక్షణ సేవలు అందించడం, కౌమార దశ బాలికలకు సేవలందించడం, వృద్ధులకు సేవలు అందించడం జరుగుతుంది, అదేవిధంగా స్పెషలిస్ట్ సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో హెల్త్ క్యాంపులు నిర్వహించడం, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు రక్త పరీక్షలు చేయడం, చికిత్సలు అందించడం జరుగుతుంది, అదేవిధంగా ఆర్ బి ఎస్ కె బృందాల ద్వారా ప్రభుత్వ స్కూళ్లలో అంగన్వాడి స్కూల్లో పిల్లలకు స్క్రీనింగ్ చేయడం, జరుగుతుంది. రెండవ దశలో(31-45 రోజులు) 30 సంవత్సరాలు దాటిన వారికి అసంక్రమిత వ్యాధుల గురించి, క్యాన్సర్, డయాబెటిస్, హైపర్ టెన్షన్ మొదలగు వ్యాధులను స్క్రీనింగ్ చేయడం జరుగుతుంది. మూడవ దశలో(46-75 రోజులు) అనుమానిత క్షయ వ్యాధి లక్షణాల వారికి, టెస్టులు చేయడం చికిత్స నిర్వహించడం, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు చికిత్స నిర్వహించడం, అంటువ్యాధులకు చికిత్సలు చేయడం జరుగుతుంది. నాలుగో దశలో(76-100 రోజులు) ట్రైబల్ హెల్త్ సేవలు మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా అందజేయడం జరుగుతుంది. అంతేకాకుండా ఈ హెల్త్ మిషన్ -100 డేస్ లో భాగంగా జిల్లాలో ఉన్న అన్ని మహిళా సంఘాల్లోని మహిళలకు (ఎస్ హెచ్ జి) టీ- డయాగ్నస్టిక్స్ ద్వారా 30 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు చేయడం, గ్రామీణ మహిళలకు డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపకల్పన చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఇటిక్యాల రైల్వే స్టేషన్ లో తుంగభద్ర రైలును ఆపండి

**ఎంపీ డీకే అరుణమ్మ వినతి**

అలంపూర్ మార్చి 05(వుదయం ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా ఇటికాల మండల కేంద్రంలో మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ను మండల ప్రజలు, బిజెపి పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటిక్యాల మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో తుంగభద్ర ఎక్స్ప్రెస్ రైలు ను ఆపాలని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజలు ఎంపీడీకే అరుణమ్మ కి వినతి పత్రం అందజేశారు.
ఇట్టి విషయంపై ఎంపీ అరుణమ్మ స్పందిస్తూ రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.
ఈ కార్యక్రమం లో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కేకే రెడ్డి, బీజేపీ ఉమ్మడి మాడలాల అధ్యక్షులు జగదీశ్ రెడ్డి, అబ్దుల్లా కిషోర్, తిమ్మారెడి, నాగేంద్ర, భీషన మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి, మార్చి 5 (వుదయం): రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు మెరుగు లక్ష్మీ, రాజయ్యలు నిర్మించుకుంటున్న ఇంటి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి, నిర్మాణం పనులు నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేయాలని, ఉగాది లోగా ప్రారంభోత్సవం నకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం గొల్లపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రాగి జావా అందిస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల పై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం , విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందించి అవసరమైన సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో లెక్కలు చేయించి, ఇంగ్లీష్ పాఠాలను చదివించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని మంచి ప్రతిభ కనబర్చినందుకు కలెక్టర్ వారిని అభినందించారు. విద్యార్థులు పాఠాలను బాగా అభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులలో అభ్యాస నైపుణ్యాలను మరింతగా పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, తహసిల్దార్, పిడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి ఉగాది లోపు గృహప్రవేశాలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**



నల్గొండ, మార్చి 05 (వుదయం ప్రతినిధి)నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేసి ఉగాది పండుగకు ముందే పూర్తిచేసుకుని గృహప్రవేశాలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ లబ్ధిదారులకు సూచించారు. గురువారం తిప్పర్తి మండలం, శిలార్మియా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను పరిశీలించారు . పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పేద ప్రజలకు స్వంత గృహాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని , ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల రూపాయల సహాయంతో లబ్ధిదారులు తమ ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ లబ్ధిదారు రాయి కరుణమ్మ ఇంటికి వెళ్లి ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చు అయిందని అడిగారు. అప్పులు తీసుకుని ఇళ్లు కట్టుకోవద్దని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని నిర్మాణాలను పూర్తిచేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. గ్రామాలలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో మురుగు, చెత్త చెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ స్థలాల్లో చెత్త వేస్తే సంబంధిత వ్యక్తులకు వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని, ఊరి అవతల చెత్త నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ,గ్రామాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా అధికారులతో కలిసి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో జానయ్య ,హౌసింగ్ ఏఈ జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పదవులు వచ్చినా పాత మిత్రులను మరువని భట్టి విక్రమార్క.

## కుమారుడి పెళ్లిలో ఆదివాసీ మహిళలకు అరుదైన గౌరవం.



మధిర మార్చి 5, వుదయం ప్రతినిధి. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య, సాక్షిల వివాహ వేడుకలో ఒక అపురూప ఘట్టంచోటుచేసుకుంది .రాజకీయ,సినీ ప్రముఖులు, సెలబ్రిటీల మధ్య. నాడు భట్టి విక్రమార్కతో కలిసి అడుగులేసిన సామాన్య ఆదివాసీ మహిళలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గత ఎన్నికలకు ముందు సీఎల్పీ నేతగా మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా బోథ్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో వీరంతాభాగస్వాములయ్యారు. ముఖ్యంగా ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లా?జైనూర్ మండలం బూసిమెట్టకు చెందిన వాలే లక్ష్మీబాయి,డాకూర్ రుక్మబాయి, దుర్గ సిందు, ఉట్నూరు మండలం దేవగూడకు చెందిన మరప గంగుబాయి,సుమన్ బాయి,సీడం లక్ష్మీబాయి. వీరంతా పాదయాత్ర ఆద్యంతం ఉత్సాహంగా పాల్గొనడమే కాకుండా,ఎండ తీవ్రతకు భట్టి అలసిపోకుండా, ఆయన ఆరోగ్యం దెబ్బతినకుండా తమ సంప్రదాయ ఆదివాసీ పానీయాలను అందించి ఆత్మీయతనుచాటుకున్నారు. పదవులు వచ్చినా పాత మిత్రులను మరువని భట్టి విక్రమార్క, తన కుమారుడి వివాహానికి వారిని ప్రత్యేకంగాఆహ్వానించారు. వివాహ వేడుకకు హాజరైన ఆ ఆదివాసీ మహిళలను భట్టి దంపతులు ఆప్యాయంగా పలకరించి,వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కేవలం అతిథులుగా మాత్రమే కాకుండా, వారికి వివాహ వేదికపైనే ప్రత్యేక స్థానం కల్పించి కూర్చోబెట్టడం అందరినీ ఆకట్టుకుంది. రాజకీయాల్లో మానవ సంబంధాలకు,కృతజ్ఞతకు ఈ ఘటన నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

## కనక దుర్గా యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక





చందూరు, మార్చి 05 (వుదయం విలేఖరి): చందూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో కనక దుర్గా యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యువత సమావేశం నిర్వహించి సంఘం అభివృద్ధి, సేవా కార్యక్రమాలపై చర్చించారు. యూత్ అధ్యక్షుడిగా నిమ్మల వెంకన్న, వైస్ చైర్మన్‌గా జక్కలి సందీప్, జనరల్ సెక్రటరీగా వరకల గణేష్, జాయింట్ సెక్రటరీగా బోయపల్లి సందీప్, ట్రెజరర్‌గా సుంకరి యుగంధర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం రిజిస్ట్రేషన్ నంబర్ 111/ 2026తో అధికారికంగా నమోదు చేయబడినట్లు సభ్యులు తెలిపారు. నూతన కమిటీ గ్రామంలో యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామాజిక సేవా కార్యక్రమాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, యువత సంక్షేమం కోసం సంఘం ముందుండి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. కొత్త కమిటీ సభ్యులకు గ్రామ పెద్దలు, యువత శుభాకాంక్షలు తెలిపారు.



## మృతుడి కుటుంబానికి జూాం భాస్కర్ ఫౌండేషన్ సాయం

చండూరు , గట్టుప్పల్ మార్చి 05 (వుదయం విలేఖరి)
గట్టుప్పల్ మండలం తెరెట్‌పల్లి గ్రామానికి చెందిన బరిగల యాదయ్య ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జూాం భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి ఆర్థిక, ఆహార సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి 50 కేజీల బియ్యం, 5 లీటర్ల వంట నూనె అందించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూాం భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మార్చి 5 (వుదయం):
కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ , జిల్లా పరిషత్ సీఈవో, ఆర్డీవో వీణ, రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.రాజు, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. స్పోర్ట్స్ స్కూల్ కి సంబంధించిన ఆన్లైన్ రిజిస్ట్రేషన్ తేదీని ఈ నెల 12.03.2026 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏ ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ, మార్చి 05 (వుదయం ప్రతినిధి)జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను పరిశీలించేందుకు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఆల్ఫా జూనియర్ కాలేజ్, వేదాంత జూనియర్ కాలేజ్ లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు, శుభ్రమైన మూత్రశాలలు, ప్రథమ చికిత్సతో కూడిన మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.
పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని, మాల్ ప్రాక్టీస్ లేదా మాస్ కాపీయింగ్ వంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్షా హాలులోకి అనుమతించాలని
పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా రాజశేఖర్ రెడ్డి,లింగాల కమల్ రాజ్.



మధిర మార్చి 5, వుదయం ప్రతినిధి,మధిర పట్టణంలోని 20 వార్డ్ కి చెందిన దాసరి శ్రీనివాసరావు కుమార్తె వివాహం మధిరలోని శ్రీరస్తు కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి జనగాం ఎమ్మెల్యే పల్లా రాజశేఖర్ రెడ్డి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఖమ్మం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ఎమ్మెల్యే పల్లా రాజశేఖర్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొగ్గుల భాస్కర్ రెడ్డి,20వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ ముత్తవరపు రాణి ప్యారి, 20వ వార్డు మాజీ కౌన్సిలర్ వేముల శ్రీను,చిదిరాల రాంబాబు, నాగలవంచ రామారావు, వంగవీడు మాజీ సర్పంచ్ వీరా రాఘవ రెడ్డి, 9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ ఆళ్ళ నాగబాబు, మడుపల్లి బీఆర్ఎస్ పార్టీ బాధ్యుడు ఐలులూరి ఉమామహేశ్వర రెడ్డి,మాటూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత ఆధ్వర్యంలో సూర్య విక్రమాదిత్య వివాహానికి హాజరైన కౌన్సిలర్లు.



మధిర మార్చి 5, వుదయం ప్రతినిధి. డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహం హైదరాబాదులో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాదం ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లు మరియు మల్లు బట్టి విక్రమార్క అభిమానులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.